Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం 12/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## స్టూడెంట్ వీసాలను తగ్గించిన ఆస్ట్రేలియా..

### ⏭| భారతీయులపై తీవ్ర ప్రభావం

**టీమీడియా, సెప్టెంబర్ 11 ,న్యూఢిల్లీ:**
అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలను ఆస్ట్రేలియా తగ్గించింది. దీంతో భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడింది. గడిచిన పదేళ్లలో స్టూడెంట్ వీసాల తిరస్కరించిన రేటు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ దేశ హోంశాఖ డేటా ప్రకారం 2026 జూన్‌లో 24.2 శాతం మేర స్టూడెంట్ వీసాలను ఆస్ట్రేలియా తిరస్కరించినట్లు తెలిసింది. 2016 జూన్‌లో 7.9 శాతంగా ఉన్న తిరస్కరణ రేటు.. ఇక 2026 జూన్ వరకు అత్యధిక స్థాయికి చేరినట్లు ప్రభుత్వ డేటా ద్వారా వెల్లడైంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో నేపాల్,




ఇండియా స్టూడెంట్ల వీసాలను ఆస్ట్రేలియా అత్యధిక స్థాయిలో తిరస్కరించింది. నేపాల్‌కు చెందిన 51 శాతం మంది విద్యార్థులను వీసాలను, భారత్‌కు చెందిన 40 శాతం మంది విద్యార్థులను వీసాలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇక చైనా విద్యార్థుల వీసాల తిరస్కరణ రేటు 5.8 శాతం ఉన్నట్లు గుర్తించారు.

# బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం




### ⏭| హాజరుకానున్న పలుదేశాల అగ్రనేతలు

**టీమీడియా, సెప్టెంబర్ 11 ,న్యూఢిల్లీ :**
ప్రపంచ దేశాల చూపు ఇప్పుడు భారత్ వైపు మళ్లింది. అంతర్జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు దేశ రాజధాని ఢిల్లీ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భారత్ అధ్యక్షతన ఢిల్లీ వేదికగా శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు హాజరవుతున్నారు. రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్ సహా 11సభ్య దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రావనుండటం ఆసక్తి రేపుతోంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, వాణిజ్య ఉద్రిక్తతలు, ఆర్థిక సవాళ్ల నడుమ గ్లోబల్ సౌత్ దేశాల అభివృద్ధి ప్రాధాన్యతలను గళమెత్తేందుకు భారత్ ఈ వేదికను సిద్ధం చేసింది. ప్రపంచ జనాభాలో సగం వాటా ఉన్న ఈ బ్రిక్స్ కూటమి ఢిల్లీ వేదికగా ఏ నిర్ణయాలు తీసుకోబోతోందో ఈ కథనంలో చూద్దాం.

మ్మడి తీర్మానంపై ఏకాభిప్రాయం కుదురుతుందా?

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక అస్థిరత, ఉక్రెయిన్–పశ్చిమాసియా సంక్షోభాలు, అమెరికా వాణిజ్య–సుంకాల విధానాల నేపథ్యంలో ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. “స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం”అనే థీమ్‌తో భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి అయిన గ్లోబల్ సౌత్ (మిగతా 3లో)

# ప్రధాని తో రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ



### ⏭| కీలక అంశాలపై చర్చ

**టీమీడియా, సెప్టెంబర్ 11 ,న్యూఢిల్లీ :**
భారత ప్రధాని నరేంద్ర మోదీతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్? పుతిన్? శుక్రవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ ఇరువురు నేతలు గత రెండు నెలల్లో రెండు సార్లు భేటీ కావడం గమనార్హం. భారత్? ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ముందే ఈ ఇరువురు నేతలు భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఇరుదేశాలు 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే, ఇంతకుముందు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూశ్ గోయల్? భారత్?–రష్యా ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని సాధించే దిశగా ఇరుదేశాల వ్యాపార వర్గాలు, సంస్థలు కృషి చేయాలని ఆయన కోరారు. ఢిల్లీలో రష్యా పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి అంటోన్? అలిఖనోవ్?తో కలిసి ‘ఇన్నోప్రోమ్ ఇండియా 2026’ కో–ఛైర్ ప్లీనరీ సెషన్?లో గోయల్ మాట్లాడారు. ప్రస్తుతం సుమారు 60 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచాలంటే, రానున్న నాలుగేళ్లలో మరో 40 బిలియన్? డాలర్లను జోడించాల్సి ఉంటుందని అన్నారు. అలాగే వార్షిక వృద్ధిరేటు (మిగతా 2లో)

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భద్రత చర్యలు



### ⏭| ఆక్టోపస్ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్

**టీమీడియా, సెప్టెంబర్ 11 ,తిరుమల:**
శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో ఆక్టోపస్ విభాగం మాక్?డ్రిల్?ను నిర్వహించింది. సెప్టెంబరు 15 నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ముఖ్యమైన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా మాక్?డ్రిల్ చేపట్టారు. టీటీడీ ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.అత్యవసర పరిస్థితుల్లో భద్రతా బలగాల స్పందనా వేగం, పరస్పర సమన్వయం, భక్తుల రక్షణ చర్యలు, వైద్య, అగ్నిమాపక సేవల అనుసంధానం వంటి అంశాలను మాక్?డ్రిల్ ద్వారా అధికారులు పరిశీలించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు అన్ని విభాగాలతో సమన్వయంతో అవసరమైన భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ తెలిపింది.బ్రహ్మోత్సవాల షెడ్యూల్?: అదేవిధంగా శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సర్వసన్నద్ధమవుతోంది. ఈ ఏడాది అధిక మాసం రావడంతో శ్రీవారి సన్నిధిలో (మిగతా 2లో)

# రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోము



### ⏭| ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**టీమీడియా, సెప్టెంబర్ 11 , హైదరాబాద్ బ్యూరో :**
రైతుల మోటర్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోమని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను అప్?గ్రేడ్ చేయడానికే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్?డీఎస్?ఎస్ పథకాన్ని వినియోగించుకుంటామన్నారు. అందులో ఎక్కడా వ్యవసాయ మోటర్లకు మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదని భట్టి విక్రమార్క తెలిపారు. అలాంటి భయాందోళన సృష్టించవద్దని ఆయన సూచించారు. థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముందని భట్టి విక్రమార్క తెలిపారు.

ఎంపిక చేసిన గ్రామాల్లో మైక్రో గ్రిడ్ల నిర్మాణం

రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించడానికి ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్లు, 53 లక్షల గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం 5,000 కోట్లు చెల్లిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విధంగా కేవలం సబ్సిడీల రూపంలోనే ఏటా దాదాపు రూ.19,000 కోట్లు ఖర్చవుతోందని ఆయన వివరించారు. ఈ నిధులను సోలరైజేషన్ వైపు మళ్లిస్తే ఖజానాపై భారం తగ్గడంతో పాటు రైతులు స్వయంసమృద్ధి సాధిస్తారన్నారు. పగటిపూట లభించే సోలార్ విద్యుత్ రాత్రివేళ అందుబాటులో ఉండనందున, ఎంపిక చేసిన గ్రామాల్లో బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్‌తో మైక్రో గ్రిడ్లను నిర్మిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

సోలార్ విద్యుత్‌తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ద్వారా గ్రామాలకు విద్యుత్ ఇచ్చే ‘మైక్రో గ్రిడ్’ ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా(పైలట్?) చేపట్టామని ఆయన మండలిలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వీజీఎఫ్ ద్వారా మూడుసార్లు టెండర్లు పిలిచినా, బ్యాటరీ స్టోరేజ్ ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో సాంకేతికత పెరిగి బ్యాటరీ ధరలు తగ్గితే ఈ ప్రాజెక్టులు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రీన్? ఎనర్జీని బలోపేతం చేయడమే లక్ష్యం

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినట్లుగా పర్యావరణహితమైన హరిత ఇంధన రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు (మిగతా 2లో)

# వాట్సప్ మెసేజ్‌లపై శ్రద్ధ

### ⏭| ఫైళ్లు చూడటంలో లేదా?

**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం**

**టీమీడియా, సెప్టెంబర్ 11 ,అమరావతి బ్యూరో :**
వాట్సప్ మెసేజ్‌లపై చూపిస్తున్న శ్రద్ధ శాఖాపరమైన ఫైళ్ల క్లియరెన్స్‌పై ఎందుకు ఉండటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్లు లేకుండా కొన్ని గంటలు కూడా ఉండలేకపోతున్నారా అని అసహనం వెలిబుచ్చారు. కలెక్టర్ల సదస్సుకు గైర్హాజరు కావడానికి ఎంత ధైర్యం అని మండిపడ్డారు. మంత్రులు, సెక్రటరీలు, హెచ్ఓడీలు, జిల్లా కలెక్టర్ల స్థాయిలో ఫైళ్లు క్లియర్ కావడానికి పడుతున్న సమయాన్ని సీఎం స్వయంగా వెల్లడిస్తూ, నిర్ణయాల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించబోనని స్పష్టం చేశారు.అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు జరుగుతోంది. కలెక్టర్ల సమావేశం రెండవ రోజున ‘సూపర్ సిక్స్’ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో హెచ్ఓడీల వద్ద




ఫైళ్లు ఎందుకు ఆలస్యమవుతున్నాయని సీఎం నిలదీశారు. ఫైళ్లు పెండింగ్‌లో పెట్టే అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అధికారుల పనితీరుపై 360 డిగ్రీల ఒపీనియన్లు తీసుకుంటానని హెచ్చరించారు.మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్ వద్ద దస్త్రాల క్లియరెన్స్‌కు ఎక్కువ సమయం పడుతోందని సీఎం ప్రస్తావించారు. తాను కూడా కొన్ని ఫైల్స్ క్లియర్ చేయడానికి నాలుగు రోజులు తీసుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. హోంమంత్రి అనిత సహా (మిగతా 2లో)

# తెలంగాణలో అనలాగ్ పనీర్‌పై నిషేధం



### ⏭| టీజీసేఫ్ కీలక నిర్ణయం

**టిమీడియా, సెప్టెంబర్ 11 , హైదరాబాద్ బ్యూరో :**

ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలోఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలామణి అవుతున్న నకిలీ, కృత్రిమ పనీర్‌పై తెలంగాణ సేఫ్టీ ఆఫ్ ఫుడ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం మోపింది. తెలంగాణ వ్యాప్తంగా నాన్‌-డెయిరీ, అనలాగ్, ఆర్టిఫిషియల్ పనీర్ తయారీ, విక్రయాలపై ఏడాది పాటు పూర్తి నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పనీర్ పేరుతో అనలాగ్ లేదా నాన్‌-డెయిరీ పదార్థాలను తయారు చేయడం, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ చేయడం, పంపిణీ, రవాణా, విక్రయించడంపై రాష్ట్రవ్యాప్తంగా కఠిన నిషేధం అమలులో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

నకిలీ, అనలాగ్ పనీర్‌ను విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు

పాలతో కాకుండా రసాయనాలు, వెజిటబుల్ ఆయిల్స్, ఇతర కృత్రిమ పదార్థాలతో చేసే అనలాగ్ పనీర్ ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తుండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ నిషేధాజ్ఞలు 2026 సెప్టెంబర్ 10 నుంచి తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని టీజీ సేఫ్ ప్రకటించింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్‌-2006 లోని సెక్షన్ 30(2)(ఎ) కింద ఆధారాలు లభించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నకిలీ, అనలాగ్ పనీర్‌ను విక్రయించినా, నిల్వ చేసినా ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తప్పవని టీజీ సేఫ్ అధికారులు హెచ్చరించారు.

ప్రజారోగ్యంతో చెలగాటం

హైదరాబాద్ వ్యాప్తంగా కొన్ని డెయిరీల్లో అనలాగ్ పనీర్?ను తయారు చేస్తున్నారు. దీన్ని నగరంలో పలు రెస్టారెంట్లు, హోటళ్లు, స్ట్రీట్? సైడ్? ఫుడ్ సెంటర్లకు సరఫరా చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఈ విషయాన్ని సీరియస్?గా తీసుకున్న టీజీసేఫ్? ఇటీవల నగరంలో 14 పనీరు, డెయిరీ కేంద్రాలపై మెరుపు దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# ప్రధాని తో రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

రెండంకెల స్థాయిలో కొనసాగించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఇదే ప్రధాన ఎజెండా!

భారతదేశంలో 'ఇన్నోప్రోమ్' సాధించిన విజయం కూడా మోదీ, పుతిన్ ద్వైపాక్షిక చర్చల ఎజెండాలో ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. అలాగే ఇంధన సరఫరా (ఫ్యూయెల్ సైకిల్?), లైఫ్ సైకిల్? సపోర్టుతో సహా పౌర అణు సహకారాన్ని బలోపేతం చేయడం కూడా ఇరువురు నేతలు చర్చించనున్నారు. అలాగే మొబిలిటీ రంగంలో సహకారాన్ని పెంపొందించడం, రష్యాకు భారతకు చెందిన నైపుణ్యం గల కార్మికుల వలసలు పెంచడం, వ్యూహాత్మక ఖనిజాల రంగంలో భాగస్వామ్యం పెంపొందించడంపై ఇరువురు నేతలు దృష్టిసారించే అవకాశం ఉంది. అలాగే జాయింట్ వెంచర్? ప్రాజెక్టుల ద్వారా ఎరువుల సరఫరాలో సహకారం మరింత పెంచడంపై కూడా వారు చర్చించనున్నారని తెలుస్తోంది.

# రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోము

(మొదటి పేజీ తరువాయి)

సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 విశేషాలను వివరించారు.

గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కేవలం 15,497 మెగావాట్లుగా మాత్రమే ఉండేదని, అయితే సెప్టెంబర్ 9 నాటికి అది 19,543 మెగావాట్లకు చేరిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. వివిధ కారణాల రీత్యా ఈ ఏడాది డిమాండ్ 20,000 నుంచి 21,000 మెగావాట్లకు పెరిగే అవకాశం ఉందని, ఈ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకునే సాంప్రదాయ, సాంప్రదాయేతర ఇంధన వనరులను సమన్వయం చేస్తూ ఈ నూతన పాలసీని తెచ్చినట్లు తెలిపారు.

రైతులకు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ పీఎం-కుసుమ్ పథకం కింద రైతులకు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు భట్టి వెల్లడించారు. ఒక్కొక్కరు 2 మెగావాట్ల చొప్పున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు ప్రాంతంలో పైలట్ ప్రాజెక్ట్‌గా పూర్తి సోలరైజేషన్ పూర్తి చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ?కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తోందని, ఇటీవల కరీంనగర్‌లో ఒక ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. మణుగూరు వద్ద సింగరేణి చేపట్టిన మిథేన్ గ్యాస్ ప్రాజెక్ట్ ఖర్చు ఎక్కువగా ఉండటంతో గిట్టుబాటు కాలేదని, అయితే కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం జరుపుతున్నామని తెలిపారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భద్రత చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

రెండుసార్లు బ్రహ్మోత్సవాలు జరగనుండటం విశేషం. సెప్టెంబరు 15 నుంచి 23 తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అనంతరం అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 నుంచి 9 గంటల వరకు స్వామివారి వాహన సేవలు కనువిందు చేయనున్నాయి.

# మరో భారీ ఫ్లైఓవర్..

**టిమీడియా, సెప్టెంబర్ 11 , హైదరాబాద్ బ్యూరో ;**

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల వాహనదారులకు ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేసి, 2027 జూన్ నాటికి ఫ్లైఓవర్‌ను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఉప్పల్--నారపల్లి మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు వరంగల్ వైపు వెళ్లే వాహనాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నప్పటికీ పలు కారణాల వల్ల నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తికాలేదు. ఈ నేపథ్యంలో పనుల్లో వేగం పెంచి వచ్చే ఏడాది జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వాస్తవానికి ఈ ఫ్లైఓవర్‌ను ఈ ఏడాది దసరా నాటికి అందుబాటులోకి తీసుకురావాలని గతంలో భావించారు. అయితే కాంట్రాక్టు సంస్థకు సంబంధించిన సమస్యలు, న్యాయపరమైన అంశాలు తదితర కారణాలతో పనులు ఆలస్యమయ్యాయి. ప్రాజెక్టు కాంట్రాక్టర్ నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించడంతో నిర్మాణ ప్రక్రియలో అంతరాయం ఏర్పడిందని మంత్రి వివరించారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు సెకండరీ ఏజెన్సీని రంగంలోకి తీసుకురావాల్సి వచ్చిందని తెలిపారు.ఈ కారిడార్ పూర్తయితే ఉప్పల్, నారపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడంతో పాటు తూర్పు దిశగా ప్రయాణించే వాహనాలకు గణనీయంగా ప్రయోజనం కలగనుంది.

# అటవీ అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

### ⏭| జిల్లా కలెక్టర్ అంకిత్

**టిమీడియా, సెప్టెంబర్ 11 ,భద్రాద్రి కొత్తగూడెం :**



విధి నిర్వహణలో అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సేవలు, త్యాగాలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం ఇల్లందు క్రాస్‌రోడ్స్ లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ అమరవీరుల సంస్మరణ సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు చలమల శ్రీనివాసరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ అంకిత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరవీరుల కుటుంబ సభ్యులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి , దేశవ్యాప్తంగా అటవీ సంపదను కాపాడే క్రమంలో ఎంతోమంది అటవీ శాఖ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడం, వారి సేవలను భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని అన్నారు . అటవీ శాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది అటవీ సంపద సంరక్షణలో అత్యంత కీలకమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ, భద్రతా పరికరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఇతర మౌలిక సౌకర్యాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.

# వ్యవసాయ భూములుగా మారుతున్న చెరువు శిఖం

- ఇళ్ల నిర్మాణాలతో కబ్జా..?
- హద్దులు కనిపించక.. ఆక్రమణలకు అడ్డేది..?

**టీ మీడియా,సెప్టెంబర్11,సింగరేణి (కారేపల్లి):**




చెరువులు,కుంటల పరిరక్షణపై ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సింగరేణి మండలంలోని సుబ్బయ్యకుంట శిఖం భూములు క్రమంగా కనుమరుగవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొంత శిఖం భూమిని వ్యవసాయ భూములుగా మార్చి సాగు చేస్తున్నారని,మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు సైతం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

శిఖం హద్దులెక్కడ..?

సుబ్బయ్యకుంట శిఖం భూములకు క్షేత్రస్థాయిలో స్పష్టమైన హద్దులు కనిపించకపోవడం ఆక్రమణలకు ఆస్కారం కల్పిస్తోందని గ్రామస్తులు అంటున్నారు.రెవెన్యూ,ఇరిగేషన్ రికార్డుల ప్రకారం సుబ్బయ్యకుంట పూర్తి విస్తీర్ణం ఎంత..? ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎంత భూమి మిగిలి ఉంది..? ఎంత విస్తీర్ణం సాగులో ఉంది..? చెరువు పరిధిలో ఎక్కడైనా నిర్మాణాలు జరిగాయా..?అనే అంశాలను అధికారులు సమగ్ర సర్వే ద్వారా తేల్చాలని కోరుతున్నారు.

పంట పొలాలుగా

సుబ్బయ్యకుంట శిఖం ప్రాంతంలోని కొంత భూమిని చదును చేసి పంటలు సాగు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఏళ్ల తరబడి సాగు కొనసాగితే భవిష్యత్తులో ఆ భూములపై హక్కులకు సంబంధించిన వివాదాలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.ఆక్రమణలు పెరిగితే చెరువులో నీటి నిల్వ విస్తీర్ణంతో పాటు చెరువుకు నీరు చేరే మార్గాలపైనా ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇళ్ల నిర్మాణాలతో కబ్జా..?

మరోవైపు సుబ్బయ్యకుంట శిఖం పరిధిగా చెబుతున్న కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆ నిర్మాణాలకు అధికారిక అనుమతులు ఉన్నాయా..? ఉంటే ఏ ప్రాతిపదికన ఇచ్చారు..? నిర్మాణాలు జరిగిన స్థలాలు చెరువు శిఖం పరిధిలో ఉన్నాయా..? లేదా..? అనే విషయాలను రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా తేల్చాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

సర్వే చేయాలి

సుబ్బయ్యకుంట భూములు పూర్తిగా అన్యాక్రాంతం కాకముందే అధికారులు స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.రెవెన్యూ,ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి అధికారిక రికార్డుల ఆధారంగా సుబ్బయ్యకుంట పూర్తి విస్తీర్ణాన్ని నిర్ధారించాలని కోరుతున్నారు.శిఖం భూములకు హద్దురాళ్లు ఏర్పాటు చేసి,సర్వేలో ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణైతే నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టి చెరువు భూమిని పరిరక్షించాలని కోరుతున్నారు.నేడు వ్యవసాయం.. రేపు నిర్మాణాలు.. ఆ తర్వాత సుబ్బయ్యకుంటే కనుమరుగైతే బాధ్యత ఎవరిది..? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సుబ్బయ్యకుంట శిఖం భూములను పరిరక్షించాలని కోరుతున్నారు.

# వాట్సప్ మెసేజ్‌లపై శ్రద్ధ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరూ నిర్ణయాల వేగాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వంలో ఫైల్ కదలికకు పట్టే ప్రతి రోజు పాలనపై ప్రభావం చూపుతుందని, అధికారులు వేగంగా స్పందించి ప్రజలకు, ప్రభుత్వానికి ఫలితాలు అందించేలా పని చేయాలని స్పష్టం చేశారు.

కాపు కార్పొరేషన్ నిధులపై సీఎం స్పష్టత

కాపు కార్పొరేషన్ రుణాలకు నిధుల కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, తక్షణమే నిధులు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కలెక్టర్ల సదస్సులో అధికారుల పనితీరుపై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారులు గంటసేపు సిద్ధమై వచ్చి, రెండు నిమిషాల్లో విషయం చెప్పమంటే తడబడటం ఇకపై కుదరదని, సమయం వృథా చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఇకపై అన్ని సమావేశాలు ఇదే తరహాలో సూటిగా, సంక్షిప్తంగా సాగుతాయని స్పష్టం చేశారు.మరోవైపు వక్ఫ్ బోర్డు పరిధిలో పెద్దఎత్తున ఆస్తులు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ తరహాలోనే మైనార్టీ శాఖ కూడా తన ఆస్తుల నుంచి ఆదాయం సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలని, మైనార్టీల సంక్షేమం కోసం అధికారులు మరింత గట్టిగా పనిచేసి న్యాయం చేయాలని ఆదేశించారు.

# శ్రీవారి సేవలో సినీ, రాజకీయ ప్రముఖులు

### ⏭| అనూహ్యంగా పెరిగిన భక్తుల తాకిడి

**టిమీడియా, సెప్టెంబర్ 11 , తిరుమల:**

శ్రీవారిని పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.సినీనటి శ్రియా శరణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రియ తన కుమార్తెతో కలిసి వేకువజామున శ్రీవారి అభిషేకలో పాల్గొన్నారు. అంతకముందు వైకుంఠ క్యూ కాంప్లెక్సు ద్వారా ఆనంద నిలయంలోకి వెళ్లి మూలవిరాట్టును దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం అధికారులు శ్రియకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.సినీనటి కృతిశెట్టి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. ఆనంద నిలయంలో కృతి శెట్టి మూలవిరాట్టును దర్శించుకుంది. దర్శనం అనంతరం, కృతిశెట్టికి రంగనాయకుల మండపంలో పండితులు, ఆశీర్వచనం ఇచ్చారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసారు.మరోవైపు వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్?లు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వారికి దర్శన ఏర్పాట్లు చేశారు. అంతకముందు మూలవిరాట్టును దర్శించుకున్న ఎంపీ మిథున్ రెడ్డికి స్వామివారిని తీర్థప్రసాదాలను అందజేశారు. మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్?కు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటలు

తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటలు పడుతోంది. శ్రీవారి సర్వదర్శనానికి అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండాయి. కంపార్టుమెంట్లన్నీ నిండి శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 69,771 మంది భక్తులు దర్శించుకున్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.6.93 కోట్లు వచ్చింది. నిన్న శ్రీవారికి 25,888 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

అనూహ్యంగా పెరిగిన భక్తుల తాకిడి

మరోవైపు శ్రీవారి దర్శనానికి భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగిన నేపథ్యంలో ఆదివారం వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ నిన్న(గురువారం) ప్రకటించింది. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు వరుస సెలవులు ఉండటంతో రద్దీ మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో 13వ తేదీన బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. ఆ సమయాన్ని సామాన్య భక్తులకు కేటాయించనుంది. దీంతో శనివారం భక్తుల నుంచి ఎలాంటి సిఫారసు లేఖలూ స్వీకరించరు.

# అలసత్వానికి వేదికగా ఎంపీపీ సమావేశం



**టీ మీడియా, సెప్టెంబర్ 11, ఆళ్లపల్లి :**
ఆళ్లపల్లి మండల స్థాయిలో ప్రజాసమస్యలు చర్చించి పరిష్కరించాల్సిన మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) సర్వసభ్య సమావేశం అధికారుల అలసత్వానికి వేదికగా మారింది. శుక్రవారం ఆళ్లపల్లి స్థానిక ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి పలు కీలక శాఖల అధికారులు గైర్హాజరవ్వడంతో సమావేశం తూతూమంత్రంగా, సాదాసీదా వాతావరణంలో ముగిసింది.?స్పెషల్ ఆఫీసర్ లాల్ చందు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరైనప్పటికీ, అధికారుల గైర్హాజరీపై అసంతృప్తి వ్యక్తమైంది. ముఖ్యంగా ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న రెవెన్యూ, వైద్య–ఆరోగ్య, రవాణా, పశుసంవర్ధక, రహదారులు ఢ భవనాలు , షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖ , ఎక్సైజ్, మత్స్య శాఖలకు చెందిన అధికారులు ముందస్తు సమాచారం లేకుండానే డుమ్మా కొట్టడంపై ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు.సమావేశానికి హాజరైన కొద్దిమంది అధికారులు మాత్రమే తమ తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అధికారులు లేకపోవడంతో పలు గ్రామాల సమస్యలపై సమగ్రమైన చర్చ సాగలేదు.

లివిద్యా వ్యవస్థ బాగోలేదు

రాఘవపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ రామ నరసయ్య మాట్లాడుతూ మండలంలోని విద్యాశాఖ పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో విద్యా వ్యవస్థ బొత్తిగా సరిగా లేదని, పాఠశాలల పర్యవేక్షణ కరువైందని మండిపడ్డారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, విద్యుత్, విద్య వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి సర్పంచులు, అధికారులు సమన్వయంతో ముందుండి కృషి చేయాలని ఆయన కోరారు.?

78 మంది విద్యార్థులు.

ఈ సందర్భంగా వాసం సర్పంచ్ సుస్మిత మాట్లాడుతూ... ఆళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మొత్తం 78 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. అయితే, పాఠశాలలో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇద్దరిలో ఎవరైనా ఒకరు వ్యక్తిగత కారణాలు లేదా అత్యవసర పనుల వల్ల సెలవు పెడితే, ఒక్క ఉపాధ్యాయుడే 78 మంది విద్యార్థులను సమర్థవంతంగా నిర్వహించడం మరియు పాఠాలు చెప్పడం తీవ్రమైన ఇబ్బందిగా మారుతోందని అధికారులకు వివరించారు. ఒకే ఉపాధ్యాయుడిపై ఇంతటి భారం పడటం వల్ల పిల్లల చదువు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థులభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పాఠశాల నిర్వహణ సజావుగా సాగేందుకు వెంటనే మరో ఉపాధ్యాయుడిని డెప్యుటేషన్‌పై అయినా నియమించాలని, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వాసం సుస్మిత కోరారు.ఈసమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు హాజరైన వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతల మయం వైరా రింగ్ రోడ్డు

**⏭ దిగబడుతున్న వాహనాలు**

**టీ మీడియా, సెప్టెంబర్ 11, వైరా:**
వైరా రింగ్ రోడ్డులోని రహదారి గుంతలమయంగా మారింది. రోడ్డు మీద గుంతలా.. లేక గుంతల్లో రోడ్డా? అన్నట్టుగా పరిస్థితి తయారైంది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ప్రధాన మార్గం ఇలా అధ్వానంగా మారినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.గుంతల్లో వాహనాలు దిగబడుతున్నాయి. గుంతలను తప్పించుకునే క్రమంలో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పే ప్రమాదం ఉంది. తాజాగా ఓ ఆటో గుంతలో దిగబడిపోయిన దృశ్యం రహదారి పరిస్థితికి అద్దం పడుతోంది.



దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి

రోడ్డుపై పేరుకుపోయిన మట్టి, దుమ్ము వాహనాలు వెళ్లే సమయంలో గాలిలోకి లేచి పాదచారులు, ద్విచక్ర వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు సైతం అవస్థలు పడుతున్నారు.




ప్రమాదం జరిగితేనే మేల్కొంటారా?

బస్టాండ్ పక్కనే ప్రధాన రహదారి పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. అధికారులు ఇంకెప్పుడు స్పందిస్తారు? చిన్న గుంతలను సకాలంలో పూడ్చకపోవడంతో అవి భారీ గుంతలుగా మారుతున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణనష్టం జరిగిన తర్వాత స్పందించడం కాదు. ప్రమాదం జరగకముందే మేల్కొని రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని . వైరా రింగ్ రోడ్డులోని ప్రధాన రహదారిని వెంటనే అధికారులు పరిశీలించి, గుంతలను పూడ్చి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 10 వేల బస్తాల ధాన్యాన్ని ఎలుకలు తినేసాయట

- **రైస్ మిల్లులో ఘరానాసం వెలుగులోకి**



**టిమీడియా, సెప్టెంబర్ 11 ,తూప్రాన్ :**
రైస్ మిల్లులో ఘరానాసం వెలుగులోకి వచ్చింది. ధాన్యం బస్తాల్లో వరి ఉండాల్సి ఉండగా.. అందులో వరి పొట్టు దర్శనమిచ్చింది. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో మిల్లుపై అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేశారు.మల్కాపూర్‌లోని సాయి బాలాజీ రైస్ మిల్లుపై పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ తాటి నర్సింలు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ధాన్యం బస్తాల్లో వడ్లకు బదులుగా వరి పొట్టు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ధాన్యం బస్తాల్లో వరి పొట్టు ఎలా వచ్చిందని అధికారులు మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించగా.. ఎలుకలు ధాన్యాన్ని మొత్తం తినేయడంతో బస్తాల్లో కేవలం పొట్టు మాత్రమే మిగిలిందని యాజమాన్యం వివరణ ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.అయితే మిల్లు రికార్డులు, నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు.. అసలు విషయం మరోలా ఉన్నట్లు గుర్తించారు. అధికారుల ప్రాథమిక పరిశీలన ప్రకారం.. 2022–23 సంవత్సరానికి సంబంధించిన టెండర్ ధాన్యంలో 8,268 బస్తాలు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అలాగే 2024–25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన మరో 2,156 బస్తాలు తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.రెండు సీజన్లకు కలిపి మొత్తం 10,424 ధాన్యం బస్తాల లెక్కల్లో తేడాలు కనిపించడంతో అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించి.. ఆ విషయాన్ని కప్పిపుచ్చేందుకు ధాన్యం బస్తాల్లో వరి పొట్టు నింపినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.ప్రభుత్వ ధాన్యానికి సంబంధించిన వ్యవహారంలో అవకతవకలు గుర్తించడంతో సాయి బాలాజీ రైస్ మిల్లుపై కేసు నమోదు చేసి, మిల్లును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మిల్లులో మిగిలి ఉన్న ధాన్యాన్ని ఘణపూర్‌లోని సాయినాథ్ రైస్ మిల్లుకు తరలించినట్లు డిప్యూటీ తహసీల్దార్ తాటి నర్సింలు వెల్లడించారు.ఈ ఘటనతో ప్రభుత్వ ధాన్యం నిల్వల నిర్వహణపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఎంత మొత్తంలో ధాన్యం పక్కదారి పట్టింది..? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది..? అనే అంశాలపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. విచారణ పూర్తయితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# రెవెన్యూ మంత్రి పాత్రధారి, సీఎం సూత్రధారి



**⏭ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

**టిమీడియా, సెప్టెంబర్ 11 , హైదరాబాద్ బ్యూరో :**
బీఆర్ఎస్? ప్రభుత్వ హయంలో 16లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉంటే కాంగ్రెస్ వచ్చాక అవి కోటి 16లక్షల ఎకరాలకు చేరిందని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌లి ఆరోపించారు. 22ఏ బాధితులకు తమ పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నిషేధిత జాబితాలో భూములు ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులతో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం అంశంపై సీనియర్‌నేత హరీశ్‌రావు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఒకవైపు సర్?తో ఓటు హక్కు ఉంటుందో లేదనని మరోవైపు 22ఏ తమ భూముల ఎక్కడ పోతాయోనంటూ రాష్ట్రంలోని ప్రజలకు ప్రశాంతత కరవైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

భూరాబందులకు స్వర్ణయుగంలా మారింది

కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి ప్రజల ఆస్తుల్ని కర్పూరంలా కరిగిస్తున్న వైనాన్ని ఎండగడతామని తమను సస్పెండ్ చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యుల కోసం దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ, క్రయవిక్రయాలు అద్భుతంగా పెరిగి ప్రజల ఆస్తులు కూడా పెరిగాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ల్యాండ్ చోరీ నడుస్తోందని కేటీఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యం భూరాబందులకు స్వర్ణయుగంలా మారిందని తెలిపారు. మంచిరేవుల భూకుంభకోణం ఒక మంత్రి భర్తరఫ్ వరకు వెళ్లిందన్న కేటీఆర్, దేశంలోనే అతి పెద్ద భూకుంభకోణం జరుగుతోందన్నారు.

భూభారతి పేరుతో భూహారతికి

భూభారతి పేరిట భూహారతికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్?రావు విమర్శించారు. దశాబ్దాల క్రితం లేఅవుట్లైన భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లాయని మండిపడ్డారు. ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారని, మంత్రి పొంగులేటిని స్వయంగా కలిసినా ఫలితం లేదని హరీశ్? ఎద్దేవా చేశారు. 22ఏ పొరపాటు కాదు దురుద్దేశంతో చేసిన దుర్మార్గ పని అని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో పోరాడి ప్రభుత్వం మెడలు వంచుతామని హరీశ్?రావు స్పష్టం చేశారు. తప్పు కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నెపం నెడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి భూమి చుట్టూ పరిభ్రమిస్తూ భూమే కేంద్రంగా పాలన చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారని ఆరోపించారు. మంత్రి పొంగులేటికి నైతిక బాధ్యత ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలని హరీశ్?రావు డిమాండ్ చేశారు. పేదల ఇళ్లు కూల్చే హైడ్రాకు భూఅక్రమాలు కనిపించవా? అని ఆయన ప్రశ్నించారు.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదాలు



**⏭ 15 మంది మృతి!**

**టిమీడియా, సెప్టెంబర్ 11,భండారా :**
మహారాష్ట్రలో వరుస రోడ్డు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. భండారా జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు నాందేడ్ జిల్లాలో గురువారం సాయంత్రం ప్యాసింజర్ వ్యాన్, ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. రెండు ప్రమాదాల్లో కలిపి 15 మంది ప్రాణాలు కోల్పోయారు.

భండారాలో ఘోర ప్రమాదం

భండారా జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లఖ్నీ తాలూకాలోని మనేగావ్, పింపల్గావ్ మధ్య జాతీయ రహదారి–53పై ఉదయం 5 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ఘటనలో ముగ్గురు పిల్లలతో సహా కనీసం తొమ్మిది మంది మృతి చెందారు. కొంతమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. పికప్ వాహనంలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన ఓ మహిళను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరింది.

ఆ కార్యక్రమానికి వెళ్తుండగా

ప్రమాదానికి గురైన పికప్ వాహనంలో ఉన్నవారు ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్ నుంచి నాగ్‌పూర్‌కు వెళ్తున్నారు. ఓ మతపరమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు జాతీయ రహదారి–53 మీదుగా ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఓ పెట్రోల్ పంప్ నుంచి ట్రక్కు హైవేపైకి ప్రవేశించే సమయంలో వేగంగా వస్తున్న పికప్ వాహనం డ్రైవర్ అదుపు తప్పాడు. దీంతో పికప్ వాహనం ట్రక్కును ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి వాహనం తీవ్రంగా దెబ్బతింది. అందులో ప్రయాణిస్తున్న పలువురు అక్కడికక్కడే మృతి చెందారు.

# బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థికాభివృద్ధికి బ్రిక్స్‌ను ఒక ఇంజిన్‌గా మార్చాలని భారత్ పక్కా వ్యూహంతో అడుగులు వేసింది. ముఖ్యంగా ఆహార భద్రత, కృత్రిమ మేధ, ఇంధన స్థిరత్వం, సప్లై చైన్ సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా అగ్రనేతలు ఈ వేదికపై సమగ్రంగా చర్చించనున్నారు. అయితే, పశ్చిమాసియా సంక్షోభం విషయంలో సభ్య దేశాలైన ఇరాన్, యూఏఈ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నందున ఈ సదస్సులో ఉమ్మడి తీర్మానంపై ఏకాభిప్రాయం కుదురుతుందా? లేదా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఉత్తమ ఉపాధ్యాయునికిసన్మానం



**టీ మీడియా, సెప్టెంబర్ 11 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన వెంకటాపురం ప్రధానోపాధ్యాయుడు నందిపాటి శివశంకర్ కు శుక్రవారం పి జె పి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువా బోకెలతో స్వీట్స్ తో ఘనంగా సత్కరించారు విద్యా రంగంలో విశేష సేవలు ఉత్తమ బోధనకు సెప్టెంబర్ 5న కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు ఈ సన్మానం మరింత బాధ్యతను పెంచిందని విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకిత భావంతో పనిచేస్తానని శివశంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ ఆంజనేయులు ఈశ్వరయ్య సుధాకర్ నాగభూషణం మహేష్ వెంకటేష్ రవి రమేష్ కృష్ణ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు 'హిందీ దివస్' వేడుకలు



**టీ మీడియా,సెప్టెంబర్11 ముదిగొండ :**
స్థానిక న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు హిందీ దివస్ వేడుకలను శుక్రవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ పరశురామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ పరశు రామ్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు, జాతీయ సమగ్రతకు హిందీ భాష బలమైన వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు."ఏక్ భారత్ -- శ్రేష్ఠ భారత్" సాధనలో హిందీ భాష కీలక పాత్ర పోషిస్తుందని, హిందీతో పాటు ఇతర భాషలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు తమ జ్ఞాన పరిధిని మరింత విస్తరించుకోవచ్చని సూచించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు హిందీలో ప్రసంగాలు, గీతాలాపన, స్కిట్లు తదితర సాంస్కృతిక ప్రదర్శనలతో తమ ప్రతిభను చాటారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో భాషపై ఆసక్తిని పెంపొందించేలా కృషి చేస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు షాహినా బేగంను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు షాహినా బేగం, కవిత, షఫీ, సరస్వతి, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించాలి



**టీ మీడియా, సెప్టెంబర్ 11, ఆత్మకూరు :**
మక్తల్ నియోజకవర్గంలోని జక్లేర్ హైవే రోడ్డు పైన నారాయణపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీ మన్తంగోడ్ వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ ని సరఫరాచేయాలని, ఇప్పటికే ఆరుతడి పంటలు వేసుకున్న రైతులు వర్షాలు లేక ఎండిపోతున్న పంటలను కాపాడుకోలేక నరక యాతన పడుతున్న రైతులకు బాసటగా నిలవాల్సిన తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు ఉదయం 4 గంటలు సాయంత్రం 4 గంటలు, అదికూడా లోవోల్టేజ్ కరెంట్ తో మోటార్లు కాలిపోయే విదంగా కరెంట్ సప్లై చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు.తక్షణమే రైతాంగానికి నాణ్యమైన 24 గంటల కరెంటుని సరఫరా చేయాలనీ, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30,000/- రూపాయలను నష్టపరిహారంగా చెల్లించాలని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి బలరాంరెడ్డి , ఉపాధ్యక్షులు కర్నె స్వామి ,కార్యదర్శులు శ్రీ హన్మంత్ , కనకరాజు , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ , కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్ , జిల్లా ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంత్ ,జిల్లా టెలికాం బోర్డు మెంబర్ పసుల నీరజ్ ,మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి , అజిత్ సింహ్ రెడ్డి , జయానంద్ రెడ్డి, నల్లే నర్సప్ప , వివిధ మోర్చాల మండల అధ్యక్షులు, కార్యదర్శులు, భూత్ అధ్యక్షులు పదాది కారులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ..



● ఇద్దరికి తీవ్రగాయాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 11, వైరా:**
ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని పల్లిపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదంలో సింగరాయపాలెం గ్రామ సర్పంచ్ వేము నాగరాజుతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. క్షతగాత్రుల పరిస్థితిపై వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# హామీలు ఇంకా మాటల్లోనే

● కూలీలు,పేదల ఆశలు ఆవిరి

● వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన



**టీ మీడియా,సెప్టెంబర్11,సింగరేణి(కారేపల్లి):**
ఆరు గ్యారంటీలు,420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో విఫలమై ప్రజల్లో పలుచనైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు.శుక్రవారం మాణిక్యరంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయకపోవడంతో రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు,పేదలే తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులను విడుదల చేసి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు,పేదింటి మహిళలకు నెలకు రూ.2,500,రూ.500కే గ్యాస్ సిలిండర్,ఉపాధి హామీ పనులను 150 రోజులకు పెంచి రోజుకు రూ.400 కూలి చెల్లిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు.గత పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపుతూ తమ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్నా వాటిని అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులతో 40 శాతం నిధుల ఆర్థిక భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఎల్నీనో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు దొరకని పరిస్థితి నెలకొందన్నారు.ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించి ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని,కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేద,మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర భారం పడుతోందన్నారు.చౌకధరల దుకాణాల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర వస్తువులను అందించి పేద కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో నాయకులు యనమనగండ్ల రవి,కేసగాని ఉపేందర్,పండగ కొండయ్య,కరపటి సీతారాములు,పోతర్ల నాగేశ్వరరావు,చల్ల మల్లమ్మ,భూక్య రమేష్,పాయం వెంకన్న,షేక్ సైదులు,దాసరి మల్లయ్య,పాసిని నాగేశ్వరరావు,అన్నారపు కృష్ణ,పోతురాజు చంద్రరావు,రేమల్ల వీరస్వామి,కరపటి అరుణ,ఈసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత గణేష్

● పరిశుభ్రమైన ఆత్మకూరు



**టీ మీడియా, సెప్టెంబర్ 11,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రజలకు పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలకు మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తూ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ జీ. నాగమణి రాజేష్ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత విగ్రహాలను వినియోగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆమె కోరారు.మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, పరిశుభ్రంగా పర్యావరణహితంగా నిర్వహించాలని కోరారు. రసాయనాలతో తయారైన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.పర్యావరణహిత గణేష్ -- పరిశుభ్రమైన ఆత్మకూరు అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలి

● రైతు సంఘం డిమాండ్



**టీ మీడియా, సెప్టెంబరు 11 ,కూసుమించి :**
అప్రకటిత కరెంటు కోతలను ఎత్తివేసి, రైతాంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, తెలంగాణ రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. బోర్ల బావలపై ఆధారపడిన రైతాంగం కొంతమేర పంటలు సాగు చేసినప్పటికీ, సాగుకు అవసరమైన విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయి వారు ఆవేదన చెందారు. తక్షణమే రైతుల పంటలను కాపాడేందుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం, సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏడి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి కుసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేసి, విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ నాయకులు మల్లెల సంత రావు, కూసుమంచి మండలం సిపిఎం కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, నాయకులు ఎడవెల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, గంగాధర్, గన్యా నాయక్, వాసు నాయక్, రంగయ్య, రైతు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మండపాలకు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి

● సిఐ గోపాలకృష్ణ,

యస్ ఐ సంతోష్ కుమార్

**టీ మీడియా.సెప్టెంబర్11.చింతూరు:**
వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ప్రభుత్వ సింగిల్ విండో విధానం ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్ సూచించారు .మండపం ఏర్పాటు చేసే ప్రదేశంలో లౌడ్ స్పీకర్లు పెట్టి అర్ధరాత్రి వరకు ప్రజలకు సౌండ్ పొల్యూషన్ చేయరాదని తెలిపారు. నిమజ్జనం వివరాలను దరఖాస్తులో నమోదు చేయాలని తెలిపారు. ప్రజలు, వాహనదారులకు ఇబ్బంది కలిగేలా రహదారులకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు.ప్రతి మండపం వద్ద కమిటీ సభ్యులు లేదా వాలంటీర్లు అందుబాటులో ఉండాలని, సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవించి శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండా నిబంధనలు పాటించాలని సీఐ స్పష్టం చేశారువినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుల తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సీఐ గోపాలకృష్ణ, ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపారు.



# ఆయుధాల చోరీలో బిగ్ ట్విస్ట్..





● విషయాలు బయటపెట్టిన డీజీపీ!

**టీమీడియా, సెప్టెంబర్ 11 , హైదరాబాద్ బ్యూరో :**

బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆయుధాగారం నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి చోరీకి గురైన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి మల్లేష్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. చోరీకి గురైన ఆయుధాలను కూడా దర్యాప్తు అధికారులు రికవరీ చేసినట్లు వెల్లడించారు.

ఆగస్టు 30న చివరిసారిగా ఆయుధాలను తనిఖీ చేసినప్పుడు అన్నీ సక్రమంగానే ఉన్నట్లు రికార్డుల్లో నమోదైంది. ఆ తర్వాత ఆర్మీ ఆయుధాగారంలోని తాళాలు పగులగొట్టి ఆయుధాలు, మందుగుండు సామగ్రి మాయమైన విషయం ఆగస్టు 31న వెలుగులోకి వచ్చింది. తొలుత ఈ ఘటనలో బయట వ్యక్తుల ప్రమేయం ఉందా? లేక లోపలి వ్యక్తుల సహకారంతోనే చోరీ జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు సాగింది. దర్యాప్తులో భాగంగా మల్లేష్ కదలికలపై నిఘా పెట్టిన అధికారులు సాంకేతిక ఆధారాలను సేకరించినట్లు డీజీపీ వెల్లడించారు. క్రమశిక్షణా కారణాలతో మల్లేష్ గతంలో ఆర్మీ నుంచి తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు.

మల్లేష్ ఆగస్టు 28, 29 తేదీల్లో బొల్లారం ఆయుధాగారం పరిసరాల్లో రెక్కీ నిర్వహించినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు డీజీపీ తెలిపారు. రాత్రి సమయంలో సీసీ కెమెరాల నిఘా తక్కువగా ఉన్న ప్రాంతాలను పరిశీలించినట్లు గుర్తించామన్నారు. ఆగస్టు 30న కార్గిల్ గేట్ వైపు నుంచి లోపలికి ప్రవేశించి, చీకటిని ఉపయోగించుకుని ఆయుధాగారం వద్దకు చేరుకున్నట్లు డీజీపీ వివరించారు.ఆయుధాలు, మందుగుండు సామగ్రి నిల్వ చేసే ప్రాంతంలో తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలినట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఆయుధాలను బయటకు తీసుకెళ్లిన అనంతరం కారులో అచ్చంపేటకు తరలించినట్లు వెల్లడించారు.

అక్కడ తన ఇంటి సమీపంలోని గడ్డివాములో ఆయుధాలను దాచినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించినట్లు వివరించారు. అనంతరం ప్రత్యేక బృందాలు నిర్వహించిన తనిఖీల్లో చోరీకి గురైన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. బొల్లారం ఆర్మీ కేంద్రం నుంచి నాలుగు ఏకే-203 రైఫిళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్, ఆరు 9ఎంఎం పిస్టళ్లు, ఒక సివిలియన్ పిస్టల్‌తో పాటు మ్యాగజైన్లు, మందుగుండు సామగ్రి మాయమైనట్లు తొలిదశలో నమోదైన వివరాలు చెబుతున్నాయి.

పాకిస్థాన్ వెపన్ డీలర్‌తో సోషల్ మీడియా లింక్?

ఇక ఈ కేసు దర్యాప్తులో మరో కీలక అంశం తెరపైకి వచ్చినట్లు సమాచారం. మల్లేష్ సోషల్ మీడియా ఖాతాలను దర్యాప్తు సంస్థలు పరిశీలిస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతానికి చెందిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి విక్రేతకు సంబంధించిన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మల్లేష్ ఫాలో అవుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఆ ఖాతాలో షాట్‌గన్స్, ఏకే-47 తదితర తుపాకులకు సంబంధించిన వీడియోలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో చోరీ చేసిన ఆయుధాలను విక్రయించే ఉద్దేశంతోనే ఈ నేరానికి పాల్పడ్డాడా? అనే కోణంలోనూ దర్యాప్తు సంస్థలు పరిశీలిస్తున్నాయి.

మల్లేష్ నేపథ్యంపైనా దృష్టి

నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం ఉడిమిళ్ల గ్రామానికి చెందిన మల్లేష్ కుటుంబ నేపథ్యాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. అచ్చంపేటలోని సాయినగర్‌లో మల్లేష్ తండ్రి నారాయణ నివాసం ఉంటున్నట్లు సమాచారం. రెండు నెలల క్రితం మల్లేష్ తల్లి మరణించడంతో అతను సెలవులో ఉన్నట్లు సమాచారం. ఆ తర్వాత తరచూ తండ్రి వద్దకు వచ్చి వెళ్తున్నట్లు స్థానికుల ద్వారా పోలీసులు వివరాలు సేకరించారు. అదే సమయంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని బీసీ కాలనీలో మల్లేష్ కొత్త ఇంటి నిర్మాణం చేపట్టినట్లు సమాచారం. అతని ఆర్థిక పరిస్థితి, ఇటీవల జరిగిన లావాదేవీలు, పరిచయాలు, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.

ఆయుధాగార భద్రతపై ప్రశ్నలు

ఈ చోరీ ఘటనతో బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆయుధాగారం భద్రతపై కూడా తీవ్ర ప్రశ్నలు తలెత్తాయి. అత్యంత భద్రత కలిగిన సైనిక ప్రాంతంలోకి ప్రవేశించి ఆయుధాలను బయటకు తరలించడం ఎలా సాధ్యమైందన్న అంశంపై ఆర్మీ, మిలిటరీ ఇంటెలిజెన్స్, పోలీసులు విచారణ చేపట్టారు. తొలిదశలో ఆయుధాగారానికి అనుమతి ఉన్న సిబ్బందిని ప్రశ్నించడంతో పాటు సీసీటీవీ ఫుటేజీలు, ప్రవేశ-నిష్క్రమణ రికార్డులు, ఆయుధాల జారీ-స్వీకరణ రిజిస్టర్లను పరిశీలించారు. మిలిటరీ ఇంటెలిజెన్స్ కూడా దర్యాప్తులో చేరినట్లు గతంలో అధికారిక వర్గాలు తెలిపాయి.

మొత్తం ఆయుధాలు రికవరీ

చోరీకి గురైన ఆయుధాలను రికవరీ చేయడంతో దర్యాప్తులో కీలక పురోగతి సాధించినట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. అయితే ఈ ఆయుధాల చోరీ వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? మల్లేష్ ఒక్కడే ఈ వ్యవహారాన్ని నడిపించాడా? అతనికి మరెవరైనా సహకరించారా? చోరీ చేసిన ఆయుధాలను ఎక్కడికి తరలించాలనుకున్నాడు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ముఖ్యంగా పాకిస్థాన్‌కు చెందిన ఆయుధాల విక్రేతలతో ఏమైనా ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయా? అనే అంశం నిజమని తేలితే కేసు మరింత సీరియస్‌గా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది. మొత్తానికి.. బొల్లారం ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో మాజీ ఆర్మీ ఉద్యోగి మల్లేష్‌ను నిందితుడిగా గుర్తించడం, సాంకేతిక ఆధారాలతో అతని కదలికలను ట్రాక్ చేయడం, అచ్చంపేటలో ఆయుధాలను రికవరీ చేయడం దర్యాప్తులో కీలక మలుపుగా మారింది. అయితే చోరీ వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్, ఉద్దేశం, ఇతరుల ప్రమేయంపై దర్యాప్తు పూర్తయ్యే వరకు అధికారిక నిర్ధారణ కోసం వేచి చూడాల్సి ఉంది.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన

**టీ మీడియా, సెప్టెంబర్ 11 ముదిగొండ :**

మండలంలోని గోకినేపల్లి గ్రామంలో శుక్రవారం ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు మరియు అధికారులు రైతులకు పలు కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రధానంగా వరి, పత్తి పంటల్లో ఆశించే వివిధ రకాల చీడపీడలు, వాటి నివారణా చర్యలను వివరించారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీల సరైన వినియోగం మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు. పెట్టుబడి, శ్రమను ఆదా చేసే వరిలో నేరుగా విత్తనం వేసే (డైరెక్ట్ సీడింగ్) పద్ధతులపై రైతులకు దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆత్మ పీడీ, సరిత, ఎఫ్‌టీసీ ఏడీఏ వాణి, ఎఫ్‌టీసీ ఏడీ



అరుణ జ్యోతి, మండల వ్యవసాయ అధికారి సరిత, ఏఈవో వాసంతి, ఏటీఎం రమేష్‌తో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎఫ్‌బీఓ నవీన్ కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం

● ప్రమీలకు చెక్కు అందజేత

● మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా

**టీ మీడియా,సెప్టెంబర్11,సింగరేణి(కారేపల్లి):**

విధి నిర్వహణలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ) బానోత్ నవీన్ కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం అందింది.శుక్రవారం అటవీ శాఖ అమరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,అటవీ శాఖ ఉన్నతాధికారులు నవీన్ సతీమణి ప్రమీలకు రూ.30 లక్షల చెక్కును అందజేశారు.కారేపల్లి మండలం వెంకట్యాతండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దేవ్లా నాయక్,సర్పంచ్ బానోత్ బూలీ దంపతుల కుమారుడు బానోత్ నవీన్ అటవీ శాఖలో బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించేవారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే.విధి




నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ భరోసా ఇచ్చారు.కుటుంబానికి ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళం కంపెనీ జనరల్ మేనేజర్ రాజేందర్,కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య,అడపా పుల్లారావు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ టీ పౌడర్‌పై జాగ్రత్త..

● టీ బోర్డ్ ఆఫ్ ఇండియాకీలక నిర్ణయం

**టీమీడియా, సెప్టెంబర్ 11 ,న్యూఢిల్లీ :**

ఇటీవల టీ కల్తీ ఘటనలు పెరుగుతుండటంతో టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (టీబీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపింది. నాణ్యమైన టీని అందించడంతో పాటు కల్తీ చేసే వారిపై చర్యలు తీసుకోవడం, వినియోగదారులకు టీ కల్తీ మీద అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని టీబీఐ స్పష్టం చేసింది. గతంలో తయారీ కేంద్రాల్లో మాత్రమే కనిపించిన ఈ కల్తీ.. ఇప్పుడు నగరాలు, చిన్న పట్టణాల్లోని హోటళ్లు, చిన్న టీ స్టాళ్లలో కూడా కనిపిస్తున్నది. అందుకే టీ బోర్డు మీడియా ప్రచారంతో పాటు కాలేజీలు, హైస్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అలాగే కల్తీ చేస్తున్న హోటళ్లు, టీ స్టాళ్ల నుంచి నమూనాలు సేకరించి చర్యలు తీసుకుంటున్నది.

హైదరాబాద్‌లో బయటపడిన కల్తీ..

ఏప్రిల్, జూన్ నెలల్లో హైదరాబాద్‌లోని 15 ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించగా 3వేల కిలోల కల్తీ టీ పౌడర్, 1,500 కిలోల గడువు ముగిసిన టీ పౌడర్, 100 కిలోల కల్తీ బెల్లం, కృత్రిమ రంగులు దొరికాయి. ఈ దాడుల్లో 10 మందిని అరెస్ట్ చేశారు. అంతకు ముందు ఫిబ్రవరిలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేయగా అతని వద్ద కల్తీ టీ పౌడర్, బెల్లం నీళ్లు కనిపించాయి. అతను ఇంటి వద్దే కల్తీ టీ పౌడర్‌ను తయారు చేస్తున్నట్టు గుర్తించారు. హైదరాబాద్‌లోని పలు దుకాణాలు, తయారీ కేంద్రాలు, హోటళ్లు, టీ స్టాళ్ల నుంచి నమూనాలు సేకరించి ఎఫ్ఎస్ఎస్ఏఐ కి పంపిస్తున్నారు.



2024-25లో 1,307 నమూనాలను పరీక్షలకు పంపించగా 34.28 నమూనాలు కల్తీ అని తేలాయి. 2025-26లో 1,470 నమూనాలను పంపిస్తే అందులో 26.19 కల్తీ అని నిర్ధారణ అయినట్టు అధికారులు చెబుతున్నారు.

కల్తీ జరిగేది అక్కడే..

ఒకప్పుడు టీ పౌడర్ తయారీ కేంద్రాల్లోనే ఎక్కువగా కల్తీ జరిగేది. ప్రస్తుతం అక్కడ నిఘా పెరుగడంతో నగరాల్లోని టీ పౌడర్ అమ్మే కేంద్రాలు, దుకాణాలు, చిన్న హోటళ్లలో కూడా కల్తీ జరుగుతున్నదని అధికారులు గుర్తించారు. టీ బోర్డు ప్రకారం చెక్క పొడి, బియ్యం పిండితో పాటు కొన్ని రకాల కృత్రిమ రంగులను కలిపి కల్తీ టీ పౌడర్‌ను ఈ యూనిట్లలో తయారు చేస్తున్నారు. అందుకే టీ పౌడర్ తయారీ కేంద్రాల లోగోలు లేకుండానే అమ్మేస్తున్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు సర్కార్ గుడ్‌న్యూస్..




● కో-ఆప్షన్ సభ్యులుగా నియామకం

**టీమీడియా, సెప్టెంబర్ 11 , హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ ప్రభుత్వం కీలక అవకాశం కల్పించనుంది. రాష్ట్రంలో క్యూర్ పరిధికి వెలుపల ఉన్న 9 మున్సిపల్ కార్పొరేషన్లలో కో-ఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్లను నియమించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు శాసనసభలో వెల్లడించారు. స్థానిక సంస్థల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ట్రాన్స్‌జెండర్ సమాజానికి కూడా మున్సిపల్ పాలనలో భాగస్వామ్యం కల్పించేందుకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.దీంతో ఇప్పటివరకు స్థానిక సంస్థల పాలనలో పరిమితంగా ఉన్న ట్రాన్స్‌జెండర్ల ప్రాతినిధ్యం మరింత పెరిగే అవకాశం ఉంది. మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రజా సమస్యలు, సంక్షేమం, మౌలిక వసతులు, సామాజిక అంశాలపై తమ వాణిని వినిపించే అవకాశం వారికి లభించనుంది. ప్రభుత్వ నిర్ణయంపై ట్రాన్స్‌జెండర్ సమాజంలో హర్షం వ్యక్తమవుతోంది. తమ వర్గానికి స్థానిక పాలనలో ప్రాతినిధ్యం లభించడం ద్వారా తమ సమస్యలను నేరుగా పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నారు.కో-ఆప్షన్ సభ్యుల నియామక ప్రక్రియ, అర్హతలు, ఎంపిక విధానం వంటి అంశాలపై ప్రభుత్వం తదుపరి స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అయితే మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటనతో రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్లకు స్థానిక పాలనలో కొత్త అవకాశాలకు మార్గం సుగమమైనట్లైంది.

## దారి బాగు చేయమంటే.. మట్టి దిబ్బలు పోశారు!



● నడిచేందుకూ నరకమే అంటున్న కాలనీవాసులు

**టీ మీడియా,సెప్టెంబర్11,సింగరేణి(కారేపల్లి):**

దారి బురదమయంగా మారిందని,రాకపోకలకు ఇబ్బందిగా ఉందని బాగు చేయాలని కోరితే..రోడ్డుపై మట్టి దిబ్బలు పోసి వదిలేశారు.దీంతో సమస్య పరిష్కారం కాకపోగా మరింత ఇబ్బందికరంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి కారేపల్లి మండలం గాంధీపురం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నెలకొంది.కాలనీలోని అంతర్గత రహదారుల పరిస్థితి అధ్వానంగా మారింది.వర్షాలు కురిసిన సమయంలో రోడ్లు బురదమయంగా మారుతుండటంతో వాహనదారులతో పాటు కాలినడకన వెళ్లేవారు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో అంతర్గత రహదారులను బాగు చేయాలని కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శిని కోరారు.కాలనీవాసుల విజ్ఞప్తితో రహదారి మరమ్మతుల కోసం ట్రాక్టర్‌తో మట్టిని తీసుకొచ్చినప్పటికీ దానిని రోడ్డుపై దిబ్బలుగా పోసి వదిలేశారని వారు ఆరోపిస్తున్నారు.మట్టిని చదును చేయకపోవడంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా మారడంతో పాటు కాలినడకన వెళ్లేందుకు సైతం అవస్థలు పడాల్సి వస్తోందని కాలనీవాసి గోసుల పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యను గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై పోసిన మట్టిని వెంటనే చదును చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.సమస్యను పరిష్కరించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం తప్ప మరో మార్గం లేదని కాలనీవాసులు స్పష్టం చేశారు.